క్లుప్తంగా

అచ్చంపేట నుంచి పల్లె పండగ


ఎంపీడీఓ హిమమహేశ్వరి

సామర్లకోట: పల్లె పండగ కార్యక్రమాన్ని మండలంలో అచ్చంపేట గ్రామం నుంచి ప్రారంభిస్తున్నట్టు ఎంపీడీఓ కె.హిమ మహేశ్వరి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుంచి 20 వరకు ప్రతి గ్రామంలోను పల్లె పండగ కార్యక్రమం నిర్వహించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ మేరకు 14న అచ్చంపేటలో రూ.35 లక్షలతో వివిధ పనులు, రూ.20 లక్షలతో హుస్సేన్‌పురంలో శంకుస్థాపనలు ఉంటాయన్నారు. 15న పనసపాడులో రూ.45 లక్షలతోను, మాధవపట్నంలో రూ.70 లక్షలతోను, 16న నవరలో రూ.40 లక్షలతోను, చంద్రంపాలెంలో రూ.50 లక్షలతోను, పవరలో రూ.1.25 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఉంటాయని వివరించారు. 20న వేట్లపాలెంలో రూ.45 లక్షలతోను, పీబీ దేవంలో రూ.60 లక్షలతో అభివృద్ధి పనులను చేపడతారని తెలిపారు.

సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన


సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సామర్లకోట: మండలంలోని పీబీ దేవం గ్రామంలో రూ.60 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శంకుస్థాపన చేశారు. గ్రామంలో 935 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసు, గుమెళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55


కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారు


వాకతిప్పలో విశేష అలంకరణలో కనకదుర్గమ్మ


పెద్దాపురం మరిడమ్మ అమ్మవారు


రాజరాజేశ్వరీదేవి అలంకరణలో తాటిపర్తి అపర్ణాదేవి


మహిషాసురమర్దిని అవతారంలో భువనేశ్వరి అమ్మవారు

అమ్మా భవానీ.. అభయ ప్రదాయిని

- మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చిన జగన్మాత
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- నేడు విజయ దశమి పర్వదినం

పిఠాపురం: ఊరూరా దసరా సందడి నెలకొంది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన దేవీ శరన్నవ రాత్ర ఉత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లో శనివారం విజయ దశమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు పూర్తి చేశాయి. దక్షిణకాశీగా విరాజిల్లుతున్న పాదగయ క్షేత్రంలోని రాజరాజేశ్వరీదేవి అమ్మవారు మహిషాసురమర్దినిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురుహూతికాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. పిఠాపురం నియోజకవర్గంలో కొత్తపల్లి, గొల్లప్రోలు, పిఠాపురం మండలాల్లోని గ్రామాల్లో విజయ దశమికి ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు.గొల్లప్రోలు మండలం దుర్గాడలో వేంచేసిన లలితాదేవి అమ్మవారికి దుర్గాష్టమి, మహర్నవమి సమయంలో 9,000 గాజులతో అలంకరణ, 108 రకాల వంటకాలతో మహాభోగ నివేదన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేశేష


పీబీ దేవంలో సామూహిక అష్టలక్ష్మి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అభిషేకాలు నిర్వహించగా పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. తాటిపర్తిలోని అపర్ణాదేవి అమ్మవారు రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ప్రత్యేక ఏర్పాట్లు

శరన్నవరాత్ర ఉత్సవాల్లో అతి ముఖ్యమైన విజయ దశమి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. శనివారం నిర్వహించే ప్రత్యేక పూజలకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించి ఉత్సవాలకు సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని ప్రముఖ ఆలయాలతో పాటు వివిధ గ్రామాల్లో దుర్గాదేవి ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

దీక్షల విరమణకు సిద్ధమైన భవానీలు

దసరా ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లోని వేలాది మంది భవానీ దీక్షలు చేపట్టడంతో గ్రామాలు ఎరుపెక్కాయి. ఇప్పటికే అన్ని గ్రామాల్లోనూ వేలాది మంది భవానీ దీక్షలు చేపట్టారు. గత నాలుగు రోజుల నుంచి భవానీ భక్తులు దీక్షలు విరమించేందుకు గాను విజయవాడ బయలు దేరుతున్నారు.

మహిషాసురమర్దినిగా భువనేశ్వరి అమ్మవారు

పెద్దాపురం: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా మహర్నవమిని పురస్కరించుకుని పెద్దాపురం వర్జుల వారి వీధిలో వేంచేసిన భువనేశ్వరి పీఠంలో భువనేశ్వరి అమ్మవారు శుక్రవారం మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి చింతా గోపిశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, మండప ఆరాధన, సహస్రనామ కుంకుమ పూజ, అమ్మవారికి అభిషేకాలు, నవచండీ పారాయణం, శ్రీచక్రార్చన, చండీ హోమం, మంత్ర పుష్పం, దర్బారు సేవ నిర్వహించారు. దశమి రోజున పలువురు దంపతులతో పూర్ణాహుతితో పాటు, సాయంత్రం జమ్మిచెట్టుకు పూజ నిర్వహిస్తారు. పెద్దాపురం మరిడమ్మ, కాండ్రకోట నూకాలమ్మ అమ్మవార్లు శుక్రవారం మహిషాసురమర్దిని అవతారంలో దర్శనమిచ్చారు. ఆచా ఆలచాల ఈఓలు విజయలక్ష్మి, సౌజన్య ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్, తోటకూర గంగాధర్, టీవీవీ సత్యనారాయణ, వెంకటరాజు, బాబ్జి, పి.మల్లికార్జునరావు, తోట వెంకటరమణ, తెలుగుంట నరసింహారావు, కమ్మిలి వెంకటేశ్వరరావు,, తాడాల దొరబాబు భక్తులకు సేవలందించారు.

కిటకిటలాడిన ఆలయాలు

కొత్తపల్లి: దసరా ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శుక్రవారం మండలంలోని దుర్గాదేవి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక శ్రీధర్మశాస్తా ఆలయంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. శనివారం విజయ దశమి సందర్భంగా ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే గ్రామాల్లో వేలాది మంది భవానీ దీక్ష తీసుకోవడంతో పల్లెలు భవానీ భక్తులతో కళకళాడుతున్నాయి. పలు ఆలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పంచారామ క్షేత్రంలో మహిషాసురమర్దిని అవతారం

సామర్లకోట: పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్ర వేడుకలలో భాగంగా తొమ్మిదో రోజు అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం నవమి ఉత్తరాషాఢ నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఈ నెల 3న ఆలయంలో ఉత్సవాలు ప్రారంభించారు. ఆలయ అర్చకుడు సన్నిధిరాజు అంజిబాబు దీక్షాధారణ చేపట్టారు. నిత్యం ఉదయం దుర్గాశప్తశతి పారాయణ, బాలా పరమేశ్వరి మంత్ర జపం నిర్వహిస్తున్నారు. శనివారం విజయ దశమితో ఉత్సవాలు ముగుస్తాయని ఈఓ తెలిపారు. శనివారం శ్రవణా నక్షత్రంలో అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిస్తారు. మధ్యాహ్నం 2.45కు ఆలయంలో జమ్మి చెట్టు వద్ద శమీ పూజ నిర్వహిస్తారు. అనంతరం గ్రామోత్సవం ఉంటుంది. సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారికి వెండి చీర అలంకరణ చేస్తారు. శరన్నవరాత్ర ఉత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజ్‌గోపాల్‌శర్మ, సన్నిధిరాజు వెంకటరమణ, చెరుకూరి రాంబాబు, శ్రీకాకుళపు సత్యనారాయణ మూర్తి, వినయ్ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక అష్టలక్ష్మి పూజలు

మండలంలోని పీబీ దేవం గ్రామంలోని శారదా రామకృష్ణ సేవాసమితిలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో అష్టలక్ష్మి పూజలు జరిగాయి. సేవా సమితి ఆధ్వర్యంలో 65వ శరన్నవరాత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. తెల్లవారుజాము నుంచి ఇంద్రకంటి గోపాలశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో, శాస్త్రోక్తంగా సామూహిక అష్టలక్ష్మి పూజలు నిర్వహించారు. సుమారు 150 మంది మహిళలు పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న వారికి సమితి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, ప్రతినిధులు వింజమూరి సుబ్రహ్మణ్యశర్మ, వింజమూరి విశ్వనాథ్, తోటకూర గంగాధర్, టీవీవీ సత్యనారాయణ, నువ్వుల వెంకటరాజు, బాబ్జి, పి.మల్లికార్జునరావు, తోట వెంకటరమణ, తెలుగుంట నరసింహారావు, కమ్మిలి వెంకటేశ్వరరావు, తాడాల దొరబాబు భక్తులకు సేవలందించారు.


విజయదశమికి ముస్తాబైన పాదగయ క్షేత్రం


పాదగయ క్షేత్రంలో మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చిన రాజరాజేశ్వరీదేవి


రాపర్తిలో దుర్గామల్లేశరీదేవి ఆలయంలో చండీహోమం

ఈ రోడ్లపై వెళ్లేదెలా?

- పూర్తిగా ఛిద్రమైన రహదారులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు


రాళ్లు పైకి లేచిపోయి అధ్వానంగా ఉన్న నిదానందొడ్డి రోడ్డు


ప్రమాదకరంగా మారిన నిదానం దొడ్డి రోడ్డు, కల్వర్టు

కొత్తపల్లి: మండల పరిధిలోని శివారు గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా ఛిద్రమయ్యాయి. దీంతో ఆయా రోడ్లపై వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుతుకుడుమిల్లి శివారు నిదానందొడ్డి రోడ్డు మరింత అధ్వానంగా తయారైంది. రహదారి పూర్తిగా ధ్వంసమై రాళ్లు పైకి లేచిపోయాయి. పెద్ద పెద్ద గోతులు పడి కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యార్థులు ఈ రహదారి మీదుగానే సైకిళ్లపై వాకతిప్ప, కొత్తపల్లి పాఠశాలలకు వస్తారు. రహదారి పూర్తిగా ఛిద్రం కావడంతో సైకిళ్లు మరమ్మతులకు గురవుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. కాగా ఈ రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పేరుకుపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు

నిదానం దొడ్డి గ్రామానికి వెళ్లే రోడ్డులో పంట కాలువపై ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. కల్వర్టు రక్షణ గోడకు సంబంధించి సిమెంట్ రాళ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో రాత్రి పూట ప్రమాదాలు జరుగుతున్నాయి.

వాకతిప్పలో అన్న సమారాధన

కొత్తపల్లి: దేవి నవరాత్రులను పురస్కరించుకుని మండలంలోని వాకతిప్ప దుర్గాదేవి ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు రకాల వంటకాలతో అన్నదానం ఏర్పాటు చేశారు. కొత్తపల్లి, కుతుకుడుల్లి, ఉప్పాడ గ్రామాలకు చెందిన సుమారు సుమారు 2 వేలు మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రైల్వే క్వార్టర్స్‌లో పూజలు

సామర్లకోట: శరన్నవరాత్ర వేడుకల్లో భాగంగా స్థానిక రైల్వే క్వార్టర్సులోని కనకదుర్గ శిబిరంలో అమ్మవారిని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప దర్శించుకుని, పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్టర్సు వాసుల సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. కౌన్సిలర్ బలుసు వాసు, కబడ్డీ సంఘ జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ అడబాల కుమారస్వామి, రజక సంఘ జిల్లా అధ్యక్షుడు గొల్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తపాలా వారోత్సవాలు

పిఠాపురం: తపాలా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం తపాలాశాఖ ఉద్యోగులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పిఠాపురంలోని ప్రధాన తపాలా కార్యాలయం నుంచి ర్యాలీ చేసిన అధికారులు తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రజలకు తెలిసే విధంగా ఫ్లెక్సీలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐపీబీపీ మేనేజర్ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా సుకన్య సమృద్ధి యోజన పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. బాలికలు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటి వద్దకే బ్యాంకింగ్, జీవిత బీమా రూ.550 కడితే రూ.10 లక్షల ఇన్సూరెన్స్ వస్తుందని చెప్పారు. ఐపీఓ సూర్య ప్రకాష్, ఎస్‌పీఎంఎస్ ఎస్‌ఎల్ రెడ్డి పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు

సామర్లకోట: పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. శరన్నవరాత్ర ఉత్సవాల నేపథ్యంలో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారితో పాటు, మూలవిరాట్, ఉప ఆలయాల్లోని స్వామివార్లు, అమ్మవార్లకు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న మహిషాసురమర్దిని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

వేట్లపాలెంలో రేపు బేతాళ సంబరం


వేట్లపాలెంలోని బేతాళ స్వామి ఆలయం

సామర్లకోట: మండలంలోని వేట్లపాలెం గ్రామంలో ఆదివారం (13న) బేతాళ సంబరం జరుగుతుంది. ఈ సంబరానికి ఒక ప్రత్యేకత ఉంది. శరన్నవరాత్ర ఉత్సవాలు ప్రారంభం కావడంతోనే, గ్రామ శివారులో ఉన్న బేతాళ స్వామిని భారీ ఊరేగింపుగా తీసుకొచ్చి గ్రామంలో ఉన్న ఆలయంలో ఉంచారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పూజలు, పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 13వ తేదీ ఆదివారం భారీఎత్తున బేతాళ సంబరాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. బేతాళ సంబరాన్ని తిలకించడానికి గ్రామానికి చెందిన వారు ఏ రాష్ట్రంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా తప్పనిసరిగా హాజరై, ఉత్సవాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం బేతాళ సంబరాన్ని పురస్కరించుకుని గ్రామంలో నైవేద్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. పిండి వంటలు తయారు చేసుకుని, కుటుంబ సమేతంగా భోజనాలు చేస్తారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు గ్రామమంతా బేతాళ స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవం ముగింపును పురస్కరించుకుని బేతాళ స్వామిని గ్రామ శివారుకు తీసుకెళ్లి, మట్టిలో పూడ్చి వేస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాత్రి భారీఎత్తున బాణసంచా కాల్పులు ఉంటాయి.



ఆకట్టుకున్న దీపాలంకరణ

సామర్లకోట: శరన్నవరాత్ర ఉత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక పాత్రుళ్లవీధిలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మందిరంలో శుక్రవారం రాత్రి దీపాలంకరణ చేశారు. కనకదుర్గ అమ్మవారి చిత్రాన్ని దీపాలతో వెలిగించారు. అలాగే జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు. దీపాలంకరణ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యరక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. గత 24 ఏళ్లుగా పాత్రుళ్లవీధి యువకులు శరన్నవరాత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ నాయకులు పెదిరెడ్ల కృష్ణ, బొడుగు ప్రసాద్, పెదిరెడ్ల రాజు, ఎలిశెట్టి శివాజీ, బత్తుల వాసు, కర్రి రామకృష్ణ కర్రి ఉమామహేశ్వరరావు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

← సామర్లకోట కనకదుర్గ మందిరం వద్ద దీపాలంకరణను ప్రారంభించిన ఆవాల లక్ష్మీనారాయణ